
# స్వర్థజీవి

## "మిర్రర్"



కాంతారావు గారి మరణవార్త విని నేను కొయ్యబారి పోయాను

కాంతారావు గారితో నా పరిచయం ఈనాటిది కాదు గత ఆరేళ్ళుగా ఆయన నాకు తెలుసు

నేను ఈ సంస్థలో ప్రవేశించిన తొలి రోజులలో నన్ను ఆయనకి అసిస్టెంట్‌గా వేశారు అయితే, ఆయన నన్ను అసిస్టెంట్‌గా మాత్రమే చూడలేదు

మా ఇద్దరి మధ్య క్రమంగా మాటలలో వివరించ లేని అలౌకిక బంధం పెంపొంద సాగింది

పాతి కేళ్ళ వయసులో వున్న నాకు నలభై అయిదేళ్ళు దాటుతున్న ఆయనకి మధ్య ఏర్పడిన ఈ అవినాభావ బంధం అందరికీ ఆశ్చర్య పరిచేది

ఆయన కింద అప్పట్లో దాదాపు నలుగురు అసిస్టెంట్లు వుండేవారు అందరిదీ తలా ఒక ధోరణి ఎట్టి పరిస్థితులలోనూ తమ ధోరణికి భిన్నంగా వ్యవహరించని తత్వం కలిగి వుండేవారు వారి నందరిని సమన్వయ పరిచి ఆఫీసు పని చేయించటంలో కాంతారావు గారి నేర్పు, శాంత స్వభావం, వారిలో గల ప్రత్యేకతల్లో కొన్ని మాత్రమే

తమ కింది వారి మొండి వైఖరి వల్ల జరిగే అవకతవకలు ఆయన ఓర్పుగా సరిదిద్దటం ఆయన ఔన్నత్యంగా కనపడేది కఠిన చర్య తీసుకోవలసిన సందర్భాలలో కూడా, కింది వారిని ప్రేమతో మందలించి వూరుకునే వారు ఆయన వారి పట్ల కనపరిచే సమభావం నన్ను మరింత ఆయన పట్ల ఆకర్షితుడను చేయసాగింది

ఒక్క ఆఫీసు విషయాలలోనే కాక ఆయన జీవితం పట్ల కూడా గొప్ప అవగాహనతో ఉన్నత విలువలు కలిగి వుండేవారు

నావయసు యువకులలో, ప్రాపంచిక విషయాల పట్ల సాధారణంగా ఏర్పడే మోజుకు నేను గురికాకుండా, జీవితం పట్ల సదవగాహన ఏర్పరచు కోవటానికి ఆయన చెప్పే విషయాలు నాకు బాగా ఉపకరించాయి

ఆయన వద్ద పని చేసినంత కాలం నేను అదొక రకమైన ఆత్మానందం పొందేవాడిని

కాంతారావు గారు కూడా నన్నెప్పుడూ తన స్వప్రయోజనాలకి ఉపయోగించుకోలేదు

మనిషి మనిషికి మధ్య సంబంధం ఎంత నిస్వార్థ పూరితంగా వుంటే, అంత ఎక్కువగా మన సమాజంలో మానవులకి మనుగడ సులభతరం అవుతుందని ఆయన అంటూ వుండేవారు

అందుకే కాంతారావు గారు తమ స్వభావానికి విరుద్ధంగా వ్యవహరించ లేక జీవితంలో అనేక సందర్భాలలో స్వసుఖాన్ని కూడా ఎదుటి వారికోసం త్యాగం చేసేవారు పర్యవసానంగా, సాటి వారిలా ఆయన ఆస్తులు పెంచుకోలేక పోగా, బరువులు, బంధాలు మాత్రం పెంచుకున్నారు

ఆయనకి నలుగురు పిల్లలు మొదటి సంతానం గోపాలం బి యే చదివి నిరుద్యోగ పర్వంలో వుండేవాడు

తరువాత కమల ఇరవై ఏళ్ళు ఇంటరుతో చదువు ఆగిపోయింది. పెళ్ళి చేయాలనే కాంతారావు గారి ప్రయత్నం, పెద్ద కట్నం ఇవ్వలేని కారణంగా ఫలించలేదు

ఆ తరువాత ఇద్దరు స్కూలు చదువులో వున్నారు

వీరు కాక తల చెడిన అక్కగారు, వృద్ధాప్యంలో వున్న తండ్రి, ఆ ఇంట్లో అదనపు భారం. వీరంతా కాంతారావు గారి ఒక్క జీతం మీదనే బ్రతకాలి. వెనక ఆస్తులు లేవు ఓ చిన్న ఇంటిలో అద్దెకుంటూ, చాలీ చాలని ఆదాయంతో ఆ కుటుంబం కాలం గడుపుతూ వుండేది

ఆయన తరచూ నన్ను తమ ఇంటికి తీసుకు వెళ్ళే

వారు. ఆ రోజుల్లో ఆయన చెప్పిన పని చేయటమే కానీ ఎందుకు అన్న ప్రశ్న నాలో ఉదయించేదికాదు

ఈ పూట ఇక్కడే భోజనం చేసి వెళ్ళు అంటే అలాగే వుండి పోయేవాడిని

కాంతారావు గారి భార్య తన నలుగురు పిల్లలతో పాటు నాకూ భోజనం వడ్డించేది.

అయితే అలాంటి కాంతారావు గారు ఒక సందర్భంలో అనుభవించిన వ్యథ నేను ఎన్నటికీ మరిచి పోలేను

ఒకసారి మా ఇంటి నుంచి టెలిగ్రాం వస్తే సెలవు పెట్టి నా స్వంత ఊరు వెళ్ళాను. మా పెద్దల ఆజ్ఞ మేరకు పెళ్ళి చూపులు చూడవలసి రావటం, నా అభీష్టం మేరకు, శారదతో నా వివాహం నిశ్చయం కావటం చకచకా జరిగిపోయాయి.

సెలవు నుంచి తిరిగి వచ్చి ఆఫీసులో జాయిను అయిన రోజున, కాంతారావు గారికి నా పెళ్ళి నిశ్చయం అయిన విషయం చెప్పాను.

అది విని ఆయన కొంచెం సేపు చలనం లేని విగ్రహంలా వుండి పోయారు

తమ కుమార్తె కమలను నాకిచ్చి పెళ్ళిచేయాలనే అభిప్రాయం ఆయన కుండేదిట తను కట్నం ఇచ్చుకోలేని పరిస్థితి దృష్ట్యా వెంటనే ఆ విషయం నాతో ప్రస్తావించ లేక పోయారు తగిన సందర్భంకోసం ఎదురు చూస్తూ ఈలోగా నాకూ కమలకి మధ్య అవగాహన పెరుగుతుందన్న ఆలోచనతో ఆయన జాప్యం చేసారు

కానీ ఇంతలో ఇలా జరిగిపోయింది

అయితే, నేనెప్పుడూ కమలని ఆ దృష్టితో పరిశీలించలేదు కాంతారావుగారు ఈ విషయం చెప్పిన తరువాత కమల గురించి ఆలోచిస్తుంటే ఆమెతో నా జీవితం సుఖంగానే సాగుతుందని అనిపించింది

కానీ ఏమిటి ప్రయోజనం?

అనుకున్న విధంగా నాకూ శారదకి పెళ్ళి అయిపోయింది

తాను ఆశించినది జరగనందువల్ల కాంతారావుగారు బాధపడినప్పటికి, ఆ కారణంగా నన్ను మాత్రం,దూరం చేసుకోలేదు

గతంలోలా నా పట్ల అభిమానం వ్యక్తపరచ సాగారు. అది వారి గొప్పతనం

కానీ కమలను పెళ్ళి చేసుకోకుండా నేను వారి కేదో ద్రోహం చేసినట్టు నాలో నేను మధనపడేవాడిని.

కొన్నాళ్ళకి నాకు ఆఫీసులో ప్రమోషను రావటం, శారదకి అబ్బాయి పుట్టటం, నా జీవితంలో వచ్చిన కొన్ని మార్పులు.

అయితే కాంతారావుగారి కుటుంబంలో ప్రతి ఒక్కరూ మార్పులేని జీవితానికి అలవాటు పడిపోయారు.

ఉద్యోగం రాక మరింత నైరాశ్యంలో రోడ్లు పట్టుకు తిరుగుతున్న గోపాలం-

పెళ్ళి కోసం ఎదురు తెన్నులు చూసే కమల-

మృత్యువు పిలుపు కోసం ఎదురు చూసే వృద్ధ తండ్రి-

అందరికీ వండి పెడుతూ జీతం లేని చాకిరీ చేసే కాంతారావుగారి విధవ అక్కగారు-

పిల్లల బాగోగులు పట్టించుకోవటం లేదని అనుక్షణం పోట్లాడే కాంతారావుగారి భార్య-

తన స్వభావం మార్చుకుని స్వార్థప్రయోజనాలకి పాటుబడని కాంతారావుగారు-

-ఈ సజీవమైన పాత్రలతో ఆ యిల్లు ఎప్పుడూ చీకటి గృహంలా, విషాద దేవత మందిరంలా వుండేది

నాకూ ప్రమోషను రావటంతో సీటు మారింది

మారిన సీటులో కొత్త వ్యక్తుల మధ్య జీవితం నిస్సారంగా గడవసాగింది.

ఇలా వుండగా మా డిపార్టుమెంట్ వారు, మా కేడర్ వారికి ఏర్పరచిన "రిఫ్రెషర్ కోర్సు"కి నేను కూడా వెళ్ళవలసి వచ్చింది.


దాదాపు ఆరునెలల కాలం జబల్‌పూరులో వుండి ఆ కోర్సు ముగించుకుని వచ్చేసరికి-

కాంతారావుగారి మరణ వార్త తెలిసింది వారు మరణించి నాలుగు నెలలు అయిందట. ఆకస్మిక మరణానికి వైద్యశాస్త్రంలో కారణాలు ఉండ వచ్చేమో-

కానీ, నా మట్టుకు నాకూ ఆయన కూతురు పెళ్ళి కానందుకూ, కొడుకుకి ఉద్యోగం రాలేదన్న దిగులుతో చనిపోయినట్టు అనిపిస్తుంది

కమలను నేను పెళ్ళి చేసుకుని వుంటే, కాంతారావుగారు మరణించి వుండేవారు కాదేమో?

ఆయన బ్రతికి వుండగా నేను ఏ సహాయం చేయలేకపోయినందుకూ బదులుగా ఇప్పుడూ నా అంతట నేను ముందుకు వచ్చి ఆ కుటుంబానికి చేతనైన సహాయం చేయటం నా కర్తవ్యం అని నా




అంతరాత్మ బోధించసాగింది

అయితే కాంతారావుగారు బ్రతికి వున్నప్పుడు పరిష్కరింపబడని సమస్యలు ఆయన పోవటంతో మరెంత జటిలం అయ్యాయో అని మనసులో నే దిగులు చెందసాగాను

ఆ సమస్యలు విడదీయటం నాకూ ఎంత వరకు సాధ్యపడుతుంది?- అన్న ప్రశ్న నాలో ఉదయించక పోలేదు

నేను ఏం చేయాలనేది అక్కడి పరిస్థితి మీద ఆధారపడి వుంటుంది

కానీ కుటుంబ పెద్ద మరణం కారణంగా దుఃఖంలో వున్న వారిని పరామర్శించటం అనేది చిన్న పని కాదు. ఆ పని నిర్వహించబోయే వారికి తగినంత వయసు, జీవితం పట్ల అవగాహన వుండాలి. మరి ఆ అర్హతలు నాకు వున్నాయా అని క్షణం సేపు ఆలోచించాను.

సాయంకాలం ఆఫీసు అయిపోయిం తరువాత కాంతారావుగారి ఇంటికి బయలుదేరాను

ఆయన మలకపేట టి. వి. టవర్ ఎదురుగా వున్న బజారులో అద్దెకుండే వారు.

ఆ ఇల్లు చేరేసరికి, ఆ ఇంటి వాతావరణం నన్ను ఆశ్చర్యపరిచింది.

ఇంటి పెద్ద మరణించటంతో ఏర్పడే విషాద వాతావరణం అక్కడ అణుమాత్రం అయినా కనిపించలేదు

ఒక్కొక్కరిని ఎలాంటి స్థితిలో చూడవలసి వస్తుందో అనుకున్న నా అంచనా తారుమారు అయిపోయింది

ముందు రూములు నీటుగా కుర్చీలు అమర్చి వున్నాయి టీపాయి మీద వున్న ఒక పెద్ద సైజు టు-ఇన్-వన్ స్టీరియోలో హెచ్చు స్వరంలో మ్యూజిక్ విన వస్తోంది కాంతారావుగారి ఆఖరి పిల్లలు ఇద్దరూ మ్యూజిక్‌కి అనుగుణంగా అడుగులు వేస్తున్నారు.

నా రాక గమనించి ఒకరు లోపలికి వెళ్ళి వార్త అందజేశారు

కాంతారావుగారి భార్య వరండాలోకి వచ్చి నన్ను కుశల ప్రశ్నలు వేసింది నాభార్యాపిల్లలు గురించి అడిగింది పిల్లలను నాతో తీసుకు రానందుకూ ఆగ్రహించింది

నేను వచ్చిన పని మరిచిపోలేదు


కానీ ఆ విషయం ప్రస్తావించకూడని పరిస్థితిలో వుండిపోయాను

కాంతారావుగారి మరణం ఆ కుటుంబంలో ప్రతి ఒక్కరిని బాధలనుంచి విముక్తులను చేసినట్టు తెలుస్తోంది

ఆయన భార్య చెప్పిందాన్ని బట్టి-

కాంతారావుగారి మరణం తరువాత, ప్రావిడెంట్ ఫండ్, గ్రాట్యుయిటి, ఇన్సూరెన్సు మొదలగు వాటికి సంబంధించిన డబ్బు హెచ్చు మొత్తంలో ఒకేసారి

# ఇప్పటికీ జన్యు చికిత్స ఉట్టి మాటేనా?




జీవితపు మవులిక విలువలను మార్చే జన్యు చికిత్సను గురించి లోతుగా పరిశోధనలు జరుపుతున్నప్పటికీ, ఆ చికిత్స ఇంకా అందుబాటులోకి రాలేదనే అనిపిస్తుంది

వాషింగ్‌టన్ విశ్వవిద్యాలయానికి చెందిన రిచర్‌డ్ పామిటర్, పెన్‌సల్‌వేనియా విశ్వవిద్యాలయానికి చెందిన రాల్ఫ్ బ్రిన్‌స్టర్- అనబడే జన్యు-శాస్త్రజ్ఞులు- చుంచెలుకలలో జన్యు చికిత్సను జరిపి, ఆ చికిత్సను అదుపులో పెట్టడానికి తగిన నిర్దిష్టమైన సాంకేతిక నైపుణ్యాన్ని ఇంకా పొందు పరచుకోవలసి ఉందని స్పష్టంగా ప్రకటించారు

ఇ టీవల ఈ శాస్త్రజ్ఞులు చుంచెలుకల సంయుక్త బీజ కణాలతో రెండు జన్యువులను ప్రయోగాత్మకంగా పొందు పరచి వాటిని గర్భకోశాల-లోపల వదలి పెట్టి, యధావిధిగా పిండోత్పత్తి దశలను కొనసాగనిచ్చారు ఈ రెండు జన్యువులలో ఒకటి పెరుగుదలకు కారణమైన హార్మోనును స్రవింపజేసేది మరొకటి ఈ హార్మోన్ జన్యువును ఉత్తేజపరిచేది అంతే కాదు లోహ మూలకాల వల్ల కలిగే విష ప్రబావాన్ని అరికట్టే మెటల్లో దయోనిన్ అనే సంక్లిష్టాన్ని కూడ ఏర్పరిచే శక్తి ఈ జన్యువుకు ఉంటుంది

జింకు లోపం అధికంగా ఉండె ఆహారాన్ని సమకూర్చకముందే ప్రయోగానికి గురి కాబడ్డ చుంచెలుకలు ఊహాతీతమైన పెరుగుదలను చూపడం ఆసక్తిని కలిగిస్తుందని పామిటర్, బ్రిన్‌స్టర్‌లు అంటారు జింకు ఉన్న అహారాన్ని సమకూర్చిన వాటి పెరుగుదల కూడ అదే విదంగా ఉంది పోతే- ఆహారంతో సంబందం లేకుండా- మామూలు చుంచెలుకల కన్నా జన్యు చికిత్సకు గురి చెయ్యబడ్డవి రెండు మూడు రెట్లు అధికంగా ఎదగడం ఎవరైనా గమనించగలరని ఈ శాస్త్రజ్ఞులు చెబుతున్నారు

జన్యువును ఏ బాగం నుంచి ఎంత సున్నితంగా వెలుపలికి తీయాలో, ఏ మోతాదులో పరిగ్రహింపచాలో- ఎక్కడ, ఏ విధంగా అమర్చాలో- ఈ క్షణం వరకు ఎవరికీ స్ఫుటంగా తెలియదని, జరుగుతున్న పరిశీలనలన్నీ ఈ ప్రక్రియను ప్రమాణీకరించడానికేనని - ఈ శాస్త్రజ్ఞులు అనడంలో అనవుచిత్యమేమీ లేదు వీరి ప్రయోగ పలితాలను నేచర్ అనే పరిశోధనా పత్రిక ప్రచురించింది

ఈ లెక్కన జన్యు చికిత్సని మానవులలో నిరపాయకరంగా జరపటానికి మరి కొంత కాలం పట్టవచ్చు!

—రబా

**అందింది.**

**అనుకోకుండా వచ్చిన డబ్బుతో –**

**డబ్బుతో పరిష్కరించగల సమస్యలన్నింటినీ పరిష్కరించుకున్నారు**

**లంచం పెట్టి గోపాలం ఉద్యోగం కొనుక్కున్నాడు**

**కోరిన కట్నం ఆఫర్ చేసి కమలకి పెళ్ళి సంబంధం నిశ్చయం చేసారు.**

**ఆ విషయాలు ఆమె ఉత్సాహంగా చెప్పుకుంటూ పోవటం చూస్తే, కాంతారావుగారు చనిపోయినందుకూ ఆమె సంతోషిస్తున్నట్టుగా వుంది**

**ఇంటిలో అంతకు ముందు గల దారిద్ర్యాన్ని ప్రతిబింబించే ప్రతి వస్తువునూ బయట పారేసి**

## వ్యర్థజీవి

**కొత్త వస్తువును ఏర్పాటు చేసుకున్నారు**

**ఇల్లు చాలటం లేదని అదే బిల్డింగ్‌లో మరో రెండు గదులు తీసుకున్నారు.**

**ఓనరుతో చెప్పి రిపైర్లు, రంగులు వేయించి ఇంటికి అందం తెప్పించారు**

**డబ్బుతో కొనగల సుఖాలు అన్నీ కొనుక్కుంటున్నారు**

**సుఖం కారణంగా ఏర్పడిన తృప్తి వారి ముఖాలలో ప్రస్ఫుటంగా కనిపించసాగింది.**

**కాంతారావుగారి మరణం వల్ల వారు ఏ లోటుకూ గురి అవుతున్న ఛాయలు అగుపించలేదు.**

**కాంతారావుగారి భార్య తప్ప మిగిలిన వారు ఎవరూ నన్ను పట్టించుకోలేదు**

**ఆ స్థితిలో –**

**ఆ సమయంలో –**

**కాంతారావుగారి మరణం పట్ల సానుభూతి వ్యక్తపరచటం అసందర్భ ప్రస్తావనగా తేలిపోయింది**

**మనిషి మనిషికి మధ్య సంబంధం నిస్వార్థ పూరితమై వుండాలనే కాంతారావుగారు, తమ కుటుంబ సభ్యుల దృష్టిలో ఓ వ్యర్థజీవిగా మిగిలిపోయారు** □